




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

శుక్రవారం 2 జనవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## కొత్త ఏడాదిలో పొలిటికల్ హీట్

- 2026లో ఎవరిది పైచేయి?..
- ఐదు రాష్ట్రాల్లో అగ్ని పరీక్ష!
- బెంగాల్, తమిళనాట సువ్వానేనా?
- దీదీకి 'యాంటీ'గండం.. స్టాలిన్‌కు 'విజయ్'భయం!
- పెద్దల సభలో పట్టు కోసం పావులు మారనున్న దేశ రాజకీయ ముఖచిత్రం



## ఒక్క రోజులో జస్ట్ లక్ష కోట్లు!

- నానాటికీ పెరుగుతున్న యూపీఐ పేమెంట్స్
- డిసెంబర్ 1న రూ.1,15,450 కోట్ల లావాదేవీలు
- ఇదే నెలలో 8 రోజులు రూ.1 లక్ష కోట్లు దాటిన వైనం
- గ్రాసరీస్, సూపర్ మార్కెట్లలో ఎక్కువ వినియోగం
- కొనసాగుతున్న ఫోన్‌పే జోరు

# 'పాలమూరు'పై విచారణ



- కృష్ణా ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్
- ప్రాజెక్టు నీటి సోర్సును మార్చడం వెనుక అవినీతి పునాదులు
- సోర్సు మార్చడానికి మంత్రివర్గ ఆమోదం లేదు..
- అడుగుదామంటే కేసీఆర్ సభకు రావడం లేదు
- మార్గదర్శకాలు సిద్ధం చేయండని అధికారులకు చెప్పా
- ప్రాణహితచేవెళ్ల తరహాలోనే 'పాలమూరు' సోర్సు మార్చారు
- ఎవరి బాగోగుల కోసం మార్చారో విచారణకు ఆదేశించాలి

**విచారణకు ఆదేశిద్దాం..**

హైదరాబాద్

పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు అవసరమైన నీటి వనరు (సోర్సు)ను జూరాల నుంచి శ్రీశైలంకు మార్చడం వెనుక లోతైన అవినీతి పునాదులున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'పాలమూరు ప్రాజెక్టు సోర్సు మార్చడానికి మంత్రివర్గ ఆమోదం లేదు. నేను ఇదే అడుగుదామనుకుంటే కేసీఆర్ సభకు రావడం లేదు. కొందరు ఇరిగేషన్ అధికారులతో ఇటీవల జరిపిన సమీక్షలో విచారణకు ఆదేశిద్దాం..మార్గదర్శకాలు (టీఓఆర్) సిద్ధం చేయండి అని ఆదేశించా..' అని సీఎం తెలిపారు. ఈ వాసన (విషయం) పసిగట్టిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నాటి నుంచి కృష్ణా జలాలపై చర్చను వదిలేసి నల్లమల్లసాగర్‌పై మాట్లాడుతున్నారని విమర్శించారు. 'జూరాల నుంచి శ్రీశైలంకు ఎందుకు మార్చారు?..ఎవరి బాగోగుల కోసం మార్చారు?..రూ.వేల కోట్ల కమీషన్లు ఎవరి ఇంటికి వెళ్లాయి?.. తెలంగాణకు జరిగిన నష్టం ఏమిటి? అన్న దానిపై విచారణకు ఆదేశించాలి..' అని అన్నారు. కృష్ణా ప్రాజెక్టులపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం ముగింపులో రేవంత్ మాట్లాడారు. జూరాల నిల్వ సామర్థ్యం 9 టీఎంసీలే కావడంతో 300 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైలంకు 'పాలమూరు' ప్రాజెక్టు సోర్సును మార్చామంటూ మాజీమంత్రి హరీశ్‌రావు చేసిన వాదనను ఆయన తోసిపుచ్చారు. 'ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు వనరు (సోర్సు)ను తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చాలనే అత్యంత కీలక నిర్ణయాన్ని మంత్రివర్గానికి బదులు వ్యక్తిగత స్థాయిలో - మిగతా2లో



## నదీ జలాలపై సీఎంకు అవగాహన లేదు

- మేము ఆయన దగ్గర ఏం నేర్చుకోవాలి?
- చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా?
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

# బీఆర్ఎస్ వల్లే భారీ నష్టం

- నదీ జలాల విషయంలో గత ప్రభుత్వమే మరణ శాసనం రాసింది
- నీటిపారుదల మంత్రి ఉత్తమ్ ధ్వజం
- 'పాలమూరు' సామర్థ్యాన్ని 2 నుంచి 1 టీఎంసీకి తగ్గించారు
- ప్రాజెక్టుకు అవసరమైన నీటిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చారు



హైదరాబాద్

రాష్ట్రానికి సంబంధించిన నదీ జలాలకు మరణ శాసనం రాసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు అవసరమైన నీటిని జూరాల నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టుకు మార్చడం వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాల కోసం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని రెండు టీఎంసీల నుంచి ఒక టీఎంసీకి తగ్గించారని విమర్శించారు. నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడానికి వీలుగా గురువారం ప్రజాభవన్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్‌పర్సన్‌లు, ప్రజాప్రతినిధులకు ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏపీతో అలయ్ బలయ్ చేసుకుని తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు - మిగతా2లో

# జనవరిలోనూ గజగజే

- మెజారిటీ రోజులు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు
- పగటి పూట సాధారణ ఉష్ణోగ్రతలు నమోదైనా.. రాత్రి మాత్రం తగ్గుదల
- మూడోవారం తర్వాత క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల
- వాతావరణశాఖ అధికారుల అంచనా




హైదరాబాద్

అత్యల్ప ఉష్ణోగ్రతలు, తీవ్ర చలిగాలులతో డిసెంబర్ నెలలో రికార్డు సృష్టించిన శీతాకాలం.. జనవరి నెలలోనూ అదే స్థాయిలో తన ప్రతాపాన్ని చూపనుంది. డిసెంబర్ నెలలో ఏకంగా 28 రోజులపాటు సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీనికి తోడు తూర్పు ఈశాన్య దిశల నుంచి వస్తున్న గాలుల ప్రభావంతో చలి తీవ్రత అధికంగా నమోదైంది. తాజాగా జనవరి నెలలోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ నెల మూడోవారం వరకు కూడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర తగ్గుతాయని, అడపాదడపా పగటి ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణ స్థితిలో నమోదవుతాయని చెబుతున్నారు. రాష్ట్రానికి ఈశాన్య దిశ నుంచి తక్కువ ఎత్తులో బలమైన గాలుల ప్రభావంతో చలి తీవ్రత పెరుగుతుందని చెబుతున్నారు. ఈనెల మూడో వారం వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయని, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయని చెబుతున్నారు. పగటి పూట పొగమంచు ఉంటుందని, జనవరి నెలాఖరులో - మిగతా2లో

## ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర

- దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయి
- డీఆర్‌డీవో మన సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తూ స్వదేశీ రక్షణ పాటవాన్ని ఇనుమడింపజేస్తోంది
- డీప్ టెక్, మరితరం సాంకేతికతలలో దూసుకుపోవడానికి సమాయత్తమైంది

3



# గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల పరిద్పేట్ గ్రామం నూతన సంవత్సర సందర్భంగా నూతన సర్పంచి ని సన్మానం నూతన సంవత్సర సందర్భంగా వీూా కి సన్మానం చేసారు . అలాగే గ్రామ పంచాయతీ పారీశుద్ద కార్మికులను కుడా సన్మానించిన సర్పంచ్ & పాలకవర్గం . ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు ప్రజలు పాల్గొన్నారు రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన మాచారెడ్డి మండల కేంద్రంతో పాటు పాల్వంచ మండలంలో గల ప్రైవేట్ పాఠశాలలు సెయింట్ జాన్స్. ఆర్ ఆర్ హై స్కూల్,శ్రీ కాకతీయ, అబాకస్ పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదాల గురించి హెల్మెట్ ధరించడం గురించి సీట్ బెల్ట్ ధరించడం గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు అలా తెలియజేయడం వల్ల తల్లిదండ్రులు పిల్లల మాటలను గౌరవించి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తారని తెలిపారు



రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులైన రఫీ, ఇర్షాద్ఌావీజఱ పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు ప్రమాదాలు రోడ్డు భద్రతా వారోత్సవాల గురించి వివరించారు అలాగే పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థుల భద్రత గురించి బస్సుల గురించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు = .=నరేందర్ రెడ్డి , జీశీప్త్రఅ'ం శ్రీకాంత్ గౌడ్,శ్రీ ఝుఝఫ్త్రఱఝ రాంరెడ్డి అబాకస్ రఘు లో పాల్గొన్నారు ఈ రోజు మన గ్రామం లో ( ఖీజూ



) ఫరీద్ పెట్ క్రికెట్ లిగ్ ఌాబఝఱశీఅ లినిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన గ్రామం తొ పాటు దీ = ూఖశ్రీశ్రీఎ , ఝుఎఱ గ్రామాల క్రీడా కారులు పాల్గొన్నారు .. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ టొర్నమేంట్ ను నిర్వహించే కార్యక్రమానికి సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ గారికి ఎతీఱఎౕఎవ్ శ్రీఝుస్త్రబవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు

## చెట్టును ఢీకొన్న కారు.. యువకుడి దుర్మరణం





**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 1**నూతన సంవత్సర వేళ విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఖుఝతీవఎఎఎ । నూతన సంవత్సర (చీవష ్ఝతీ) వేళ విషాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఖుఝతీవఎఎఎ । ఏడాదిన్నర కిందటే వివాహం.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన గోపు నరేష్ (30) కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్నాడు. నరేష్‌కు ఏడాదిన్నర క్రితమే ప్రస్తుత భిక్కనూరు సర్పంచ్ కూతురితో వివాహం జరిగింది. అయితే నరేష్ ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో (ఎఎఎవతీఖుఝఎ) ఉంటున్నట్టుగా తెలుస్తోంది. న్యూ ఇయర్ సందర్భంగా కామారెడ్డికి వచ్చిన నరేష్ గుమస్తా కాలనీ నుంచి ఇంటికి వెళ్తుండగా కలెక్టరేట్ సమీపంలోని జయశంకర్ కాలనీ వద్దకు రాగానే కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన ప్రభుత్వ సలహాదారు



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు... ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న దాసరి రజని

రజనికి పలువురి అభినందనలు



**జగిత్యాల్, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్జనవరి 1** రాష్ట్ర స్థాయిలో సోషల్ సర్వీస్ చేస్తున్న విద్యారంగ ప్రముఖులకు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డులు అందజేస్తుండగా జగిత్యాలకు చెందిన ప్రిన్సిపాల్ దాసరి రజనీని అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్ లో సెస్ ఆడిటరియంలో గురువారం మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థపకులు దుర్గరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సినీ రచయిత, దర్శకులు, తెలుగుబుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ జ్యూరి మెంబర్ టివి అశోక్ కుమార్ చేతుల మీదుగా రజనికి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జాతీయ ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత సొడాల వెంకట సుబ్బలక్ష్మి, అందే భూమయ్య, ఎక్కల్ దేవి శోభ, నరేష్ యాదవ్, సోడాల ప్రభాకర్ తదితరులు పాల్గొని రజనీని అభినందించారు ఈనెల 3న సావిత్రి భాయ్ పూలే అవార్డుల ప్రధానం పూలే ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసరి రజని సావిత్రిభాయ్ పూలే ఫౌండషన్ ఆధ్వర్యంలో జనవరి 3న రవీంద్ర భారతిలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన, సేవా కార్యక్రమాలు చేస్తున్న పలువురికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు సావిత్రి భాయ్ పూలే ఫౌండషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసరి రజని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ వి.హన్మంతరావులు, పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనగ గోపి లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని రజని వివరించారు.

## డ్రైవ్ కేసులు ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** న్యూ ఇయర్ సందర్భంగా పోలీస్ శాఖ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 242 మందిపై కేసులు నమోదు చేశారు. కామారెడ్డిన్యూ ఇయర్ సందర్భంగా డ్రంకన్ డ్రైవ్‌పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు బృందాలుగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 242 కేసులు నమోదు.. జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి జనవరి 1 ఉదయం 5 గంటల వరకు ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో ఎక్కడికక్కడ పోలీసులు





ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. నూతన సంవత్సర వేళ మందుబాబులు మద్యం తాగి సంబరాలు చేసుకున్నారు. కాగా.. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో 242 కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

## పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన.



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** కామారెడ్డి జిల్లాలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్స్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది.రహదారి నియమాలు మరియు హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత,ఉపయోగం గురించి వివరించడం, రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు,ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు. సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు... జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడు

## గ్రామం లో నీటి పరిష్కార సమస్య



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామం లో నీటి సమస్య పరిష్కారం చేసుతున్న నూతన సర్పంచ్ ఆంజనేయులు గ్రామంలో నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపించి, సమస్యను వెంటనే పరిష్కరించిన సర్పంచ్ అంజన్న గారికి హృదయపూర్వక అభినందనలు మీ కృషి మన గ్రామ అభివృద్ధికి మార్గదర్శకం."ప్రతి నీటి బిందువు మన ఆత్మీయ బంధువు. గెలిచినప్పటి నుండి నిమిషం నిలకడ లేకుండా చుక్కాపూర్ గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకుపోతున్న మేధావి మరియు మృధుస్వభావి. ప్రకృతి పరిరక్షక ప్రగతి కర్షక చుక్కాపూర్ ఆత్మీయ బంధువు అంజన్న కు అభినందనలుూా నూతన సంవత్సర వేడుకల్లో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల్ చుక్కాపూర్ గ్రామంలో కాంపెల్లి గడ్డం రెడ్డి సంగం అభ్యర్థులు నూతన ప్రెసిడెంట్, నూతన వైస్ ప్రెసిడెంట్ మరియు క్యాషియర్ ఏనుకోవడం జరిగింది ఇందులో ూ. దేవ రెడ్డి ప్రెసిడెంట్గ్ గా యెనుకోవడం జరిగింది.

## ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె సంప్రదించండి





**మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ జమ్మికుంట, జనవరి 1 అక్షర రేఖ :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. గురువారం నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం



ఈటల చేసిన అభివృద్ధి తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు

**జమ్మికుంట, జనవరి 1, అక్షర రేఖ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల రాజేందర్ అన్ని రకాల అభివృధి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి గానీ చేసింది శూన్యం అని నాయకులు స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచాడని. గెలిచిన తర్వాత నియోజకవర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని బీజేపీ నాయకులు మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేసింద్రో చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ చేసిన అభివృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపారాణి, మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్దన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊడుగుల మహేందర్, శనిగరపు రవి, గుర్రం పరుశు రాం, గట్టు రాకేష్, కడెం సతీష్, అహ్మద్ పాషా, పుల్లూరు ప్రశాంత్, పసునూటి శివ, లల్లూ, కొండపర్తి ప్రవీణ్, ముకుంద సుధాకర్, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్, రావుల మైపాల్, అప్పల రవీందర్, పోలు వెంకటేష్, మంతిని అశోక్, మేడిపల్లి కుమార్, కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం





**జగిత్యాల, జనవరి 01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** వెల్గటూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సర్పంచ్ గంగపుత్ర ముద్దుబిడ్డ బండమీది కవిత –గోపిలను గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సముద్రాల తిరుపతి మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని పొందుతూ భారీ మెజార్టీతో గెలుపొందడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నూతన సర్పంచ్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గల్ఫ్‌లో ఉన్న గంగపుత్రులు ఎల్లప్పుడూ గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తారని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సభ్యులు, యువకులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

# క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా యువత కి బహుమతి ప్రధానం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 1** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్, 30 వ వార్డు లెప్రస్ కాలనీ నందు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ముఖ్య అతిధి గా పాల్గొని నూతన సంవత్సర కేక్ కట్ చేసి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా నైపుణ్యం అలవర్చుకోవాలని కోరారు. యువత మద్యం మరియు డ్రగ్స్ కు బానిసలు గా మారకుండా, విద్య తో పాటు క్రీడాల్లో ఆసక్తి గా పాల్గొనాలని అన్నారు. రానున్న రోజుల్లో యువత కి పెద్ద ఎత్తున ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కళ్ళెం శేష్ రెడ్డి, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, సుంకర రమేష్, గుర్రం రాకేష్ రెడ్డి, ఉపేందర్ మరియు చర్చ్ పాస్టర్ దాసరి. మధార్, కాలనీ వాసులు ఇమ్మానుయేల్, విజయ్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరం సందర్భంగా



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద భక్తులు తండోపతండాలుగా కరీంనగర్ నిజామాబాద్ సిరిసిల్ల కామారెడ్డి సిద్దిపేట హైదరాబాద్ మెదక్ మొదలగు జిల్లాలలో నుండి వచ్చి దర్శించుకున్నారు నూతన సంవత్సరంలో జీవితం సుఖమయముగా గడవాలని సకల శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ స్వామి వారిని వేడుకున్నారు సుదూర ప్రాంతాలలో నుండి వచ్చిన భక్తులకు నీటి సదుపాయం మరియు ఇతర సౌకర్యాలను ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రాంచంద్రం కల్పించారు ఇట్టి కార్యక్రమాలలో చైర్మన్ కమలాకర్ రెడ్డి ఓ ప్రభు రామచంద్ర రణ్ జూనియర్ అసిస్టెంట్ ఆలయ అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు

## ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్‌ను సన్మానించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేశుని శ్రీనివాస్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు.విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, కర్తవ్యపరాయణతకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎస్పీ మాట్లాడుతూ, రాజేశుని శ్రీనివాస్ పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ సమాచార సేకరణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి అధికారులు పోలీస్ శాఖకు ఆదర్శమని తెలిపారు.సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొని, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా అదే అంకితభావంతో సేవలు అందిస్తానని అన్నారు.

## పలు చర్చ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**జగిత్యాల, జనవరి01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లాల్లోని పలు చర్చ్‌లో నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు క్రిస్మస్ తరువాత తొందరలో వచ్చే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు నిర్వహించడంతో చర్చ్ పరిసరాలు భక్తిమయంగా మారాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రత్యేక సందేశాన్ని అందిస్తూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ప్రేమ, ఐక్యత తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలోని అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని, కొత్త సంవత్సరంలో సదాచరణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.వేడుకల్లో పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని, పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రార్థనలు, బైబిల్ వచనాల పఠనం, కీర్తనలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.తదుపరి కార్యక్రమం అనంతరం చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయగా, అందరూ ఆనందంగా పాల్గొన్నారు. ఈ న్యూ ఇయర్ వేడుకలు సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించాయని పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 1**దహైదరాబాద్ లో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందించి సత్కరించారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలి

: ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** పోలీసు అధికారులు ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు., కామారెడ్డి పోలీసు అధికారులు ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సరికొత్త ఆలోచనలు.. ఆధునిక పరిజ్ఞానంతో. .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోలీసు అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. గతేడాదిలో చాలా వరకు రోడ్డు ప్రమాదాలను, 64 మరణాలను తగ్గించగలిగామన్నారు. ఇతర రాష్ట్రాల గ్యాంగ్ లను పట్టుకొని వారిని జైలుకు పంపడమే కాకుండా వారిపై పీడీ యాక్టు కూడా నమోదు చేశామని తెలిపారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి–1** నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు. అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-సియం ఎ.రేవంత్ రెడ్డి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 1** జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్హూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**జగిత్యాల, జనవరి01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ ఎలెక్షన్లో నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజే (ఐజేయు ) అనుబంధం జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన పిఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు ఎవిన్ రాజు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ కోశాధికారి బోయిని పెల్లి శ్రీధర్ రావు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## జైన కోసునూరు పల్లె గల్ఫ్ సేవ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**జగిత్యాల, జనవరి 01, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గల్ఫ్ సేవ సమితి మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుడిగా సేవలందించిన జాడి రాజశేఖర్ అకాల మరణం సమాజానికి తీరని లోటుగా మారింది. ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి గల్ఫ్ సేవ సమితి 30000 ఆర్థిక సహాయం అందజేసింది. కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి గల్ఫ్ సేవ సమితి అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు సుంకు మధుసూదన్ మాజీ అధ్యక్షులు కొస్న మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడలు మేడి ఇందయ్య ఉపాధ్యక్షులు ఎన్నోము వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి సముద్రాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కోసం కంట్రోల్ రూమ్



**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హోబిల్ రెడ్డి జనవరి 01** గ్రామప్రజలకు తెలియచేయునది ఏమనగా రైతులు వ్యవసాయ బావుల వద్ద 3నూ, 5నూ కరెంట్ సాంక్షన్ ఉండి 7నూ మోటార్ పంపు సెట్ లు ఉన్నచోట ప్రభుత్వం ఎలాంటి ఖర్చులు లేకుండా ఉచితంగా 7నూ గా సాంక్షన్ లుగా మార్చి ఇస్తుంది. ఇట్టి అవకాశన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. మరిన్ని వివరాలకు విద్యుత్ బిల్లు అధికారి గారిని మీ ఆధార్ కార్డు మరియు విద్యుత్ సాంక్షన్ నంబర్ రశిదు తో సంప్రదించగలరు. ఇట్లు భారతీయ కిషన్ సంగు చుక్కాపూర్.=ూా శాఖలో ఆలపించే గీతం ఇప్పటిదాకాబ సంస్కృతంలో ఉండేది అది ఇప్పుడు పూర్తిగా తెలుగులో వచ్చింది,.

## లంగాణ రాష్ట్ర ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 1** నూతన సంవత్సర శుభ సందర్భంగా ఈరోజు సెక్రటేరియట్ లో. మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని. మంత్రివర్యులు శ్రీ ధనసరి సీతక్క ని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని. మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ..

**కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.**

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్,జనవరి 01(అక్షర రేఖా న్యూస్):** జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు వాళ్ళ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కార్యాలయ సిబ్బంది కలిసి విద్యార్థుల చలి నుండి రక్షణ పొందే దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా 2025 సంవత్సరంలో సాధించిన పురోగతి, మిగిల్చిన మధురస్మృతులు మరియు విజయాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ కలెక్టర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2026 జిల్లావాసులందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలు చేపట్టిన ప్రతి కార్యం నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, సమష్టి కృషితో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిరోహించి, రాష్ట్రస్థాయిలో ఆదర్శ జిల్లాగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి... ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు. నూతన సంవత్సరం అందరికీ కొత్త ఆశలు, నూతన ఉత్సాహం, మరిన్ని విజయాలను అందించాలని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి




**ప్రజల భద్రతే ఆర్టీసీ భద్రత:**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 01(అక్షర రేఖా న్యూస్): రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.ెదక్ ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, స్కూల్-కళాశాలలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరియు పనిచేసే వర్గం ప్రభావితమవుతున్న నేపథ్యంలో, వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు అదనపు కలెక్టర్ సూచించారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారికి సెలక్షన్ గ్రేడ్ పదోన్నతి..



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్,జనవరి 01 (అక్షర రేఖా న్యూస్);** తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, ప్రస్తుతం మెదక్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ డి. వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారికి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్ కు పదోన్నతి లభించింది. ఈ పదోన్నతి గురువారం అనగా 01-01-2026 నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఈరోజు నుంచే జిల్లా ఎస్పీ గారు సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహించనున్నారు. ఈ పదోన్నతి పొందినందుకు గాను జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా ఎస్పీ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహణ

**:మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్**

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 01(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఀఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదే ఉత్సాహంతో ప్రజలకు సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సుభాష్ చంద్ర బోస్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాల సాధన్‌లో పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 01(అక్షర రేఖా న్యూస్);** గురువారం మెదక్ పట్టణంలోని బాల సాధన్‌లో పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.పిల్లలతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన ఎస్పీ గారు వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్తులో వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాల వివరాలు తెలుసుకొని, మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, కష్టపడి చదివే అలవాటు ఉంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పిల్లలకు ప్రోత్సాహం అందించారు.పిల్లల భవిష్యత్తే సమాజ భవిష్యత్తు అని, వారు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు. నూతన సంవత్సరంలో పిల్లలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా చదువులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్, డీఎస్పీలు శ్రీ ప్రసన్న కుమార్, శ్రీ నరేందర్ గౌడ్, శ్రీ రంగా నాయక్, సీఐలు శ్రీ మహేష్, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ శైలేందర్, బాల సాధన్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వడ్ల రాజు జన్మదిన వేడుకలు వేడుకుల్లో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జనవరి 01(అక్షర రేఖా న్యూస్):** హవెలిఘనపూర్ గ్రామ ఉప సర్పంచ్ వడ్ల.బిఆర్ ఎస్ పార్టీ సీనీయర్ నాయకులు వడ్ల రాజు జన్మదిన వేడుకలు హవెలిఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మండల నాయకులతో కలసి ఉప సర్పంచ్ రాజతో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఆయనకు సన్మానించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పాలకవర్గం మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నది ప్రతిపక్ష పార్టీలో అయినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. నిరంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తూ,గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. ఇందుకు తమ వంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు పద్మ దేవేందర్ రెడ్డి గారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోహవెలిఘనపూర్, గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, వార్డు సభ్యులు లావణ్య, దండు స్వప్న, కమ్మరి ఆంజనేయులు, రాణి, గణపతి,బత్తుల వెంకటేశం, కుర్మ అంజమ్మ, మన్నె శ్రీనివాస్, ఎర్ర దేవయ్య,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజా గౌడ్, నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, రామచంద్రారెడ్డి, కిష్టయ్య, కుర్మ పోచయ్య, లక్ష్మీనారాయణ, మోహన్ గౌడ్,సత్యం గౌడ్,నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిద్దు, ఎల్లప్ప, అజయ్, వడ్ల. నాగరాజు, నల్ల రాజు, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారికి సెలక్షన్ గ్రేడ్ పదోన్నతి..

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్,జనవరి 01 (అక్షర రేఖా న్యూస్);** తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, ప్రస్తుతం మెదక్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ డి. వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారికి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ (జీూ+) నుండి సెలక్షన్ గ్రేడ్ (ూవశ్రీవష్ఱశీఅ +త్ీుఎవ) కు పదోన్నతి లభించింది. ఈ పదోన్నతి గురువారం అనగా 01-01-2026 నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఈరోజు నుంచే జిల్లా ఎస్పీ గారు సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహించనున్నారు. ఈ పదోన్నతి పొందినందుకు గాను జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా ఎస్పీ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## నూతన సంవత్సర సందర్భంగా నూతన వస్త్రాలు పెడుతూ శుభాకాంక్షలు తెలియజేసిన ఆకినపల్లి శిరీష ప్రవీణ్



**జమ్మికుంట, జనవరి 1, అక్షర రేఖ :** పాత బాధలు ఏమున్నా తొలగిపోయి, నూతన సంతోషం, ఆశలు ఆశయాలు అన్ని ఈ నూతన సంవత్సరంలో నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. గురువారం హుజురాబాద్ మండలం తోకలపల్లి, చెల్పూర్, శాల్లపల్లి, ఇందిరానగర్ చర్చ్ లల్లో మహిళలకి చీరలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ సర్పంచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటనక్కలు గుంపుగా చేరి

**ఆయన సహనాన్ని, ధైర్యాన్ని పరీక్షిస్తున్నాయి**

**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి హాబిల్ రెడ్డి జనవరి 01** అయినా అదే తొణకని, బెనకని వ్యక్తిత్వం. అదే సమర నినాదం, అదే యుద్ధ నీతి..ఎవరో రాస్తే చరిత్ర పుట్టదు నీ చరిత్ర నువ్వే రాసుకోవాలి అని తన చరిత్ర తానే రాసుకున్న యోధుడు రమణన్న... గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలూలీ నా పుట్టినరోజు సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆత్మీయులకులి హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు నాపై చూపిన ప్రేమాభిమానాలు ఎన్నటికీ మరచిపోలేను. మీ ఆశీస్సులు, దీవెనలు ఎప్పటికీ నాపై ఇలానే ఉండాలని కోరుకుంటూ.. కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి శాసన సభ్యులు




## రైతులకు సరిపడా యూరియా నిల్వలు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**

**యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు**

**యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి-01** సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రగతి సారథికి 'నవ' శుభాకాంక్షలు

**సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జనవరి 1** హైదరాబాద్ :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ‘పాలమూరు‘పై విచారణ

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్న వ్యక్తి (కేసీఆర్)ని శిక్షించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పింది. అదే తరహాలో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు సోర్సును మార్చారు. దీనిపై సభలోనే మాట్లాడదాం రండి కేసీఆర్.. పాలమూరు కోసం రోజుకు 2 టీఎంసీల చొప్పున 35 రోజులు జూరాల వద్ద నీళ్లు తీసుకోవచ్చని నాటి సీఈ నివేదిక ఇచ్చారు. అయితే రోజుకు 3 టీఎంసీల చొప్పున 30 రోజుల్లో 90 టీఎంసీలను జూరాల వద్దే తీసుకునే అవకాశం ఉండేది. అప్పుడు పోతిరెడ్డిపాడు, మల్యాల, ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్టు ద్వారా తరలించుకోవడానికి శ్రీశైలంలో ఏపీకి నీళ్లు లభించేవి కాదు. తెలంగాణను కేసీఆర్, హరీశ్ అచేతనావస్థలోకి నెట్టేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేసీఆర్, హరీశ్‌ను ఉరేసినా తప్పులేదు. వారి పాలనలో శ్రీశైలం నుంచి నీళ్లను తరలించుకు సామర్థ్యాన్ని ఏపీ 4.5 నుంచి 13 టీఎంసీలకు పెంచుకుంది..’ అని సీఎం అన్నారు.

**కిరణ్‌కుమార్‌రెడ్డి లెక్కలకు కేసీఆర్ సమ్మతి**

‘రాష్ట్ర విభజనకు ముందు నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఏపీకి ప్రయోజనం చూకూర్చాలనే ఉద్దేశంతో కృష్ణా బేసిన్‌లో ఏపీ ప్రాజెక్టులు 512, తెలంగాణ ప్రాజెక్టులు 299 టీఎంసీలు వాడుకుంటున్నాయని లెక్కలు తీయించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య (తాత్కాలికంగా) నీటి పంపిణీ కోసం కేంద్రం నిర్వహించిన సమావేశంలో.. నాటి తెలంగాణ, ఏపీ సీఎంలు కేసీఆర్, చంద్రబాబు పాల్గొని నికర జలాల్లో ఉమ్మడి ఏపీకి ఉన్న 811 టీఎంసీల వాటాలో ఏపీకి 512 (66%), తెలంగాణకు 299 టీఎంసీలు(34%) సరిపోతాయనే లెక్కల ఆధారంగానే ఒప్పందం చేసుకుని తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశారు.
తొలుత ఏడాది కోసం చేసుకున్నా, ఆ తర్వాత వరుసగా మరో రెండేళ్లు ఈ ఒప్పందాన్ని పొడిగించేందుకు కేసీఆర్, హరీశ్ సమ్మతి తెలిపారు. కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమల్లోకి వచ్చే వరకు ఈ ఒప్పందాన్నే కొనసాగించాలని, అప్పటి వరకు మళ్లీ ఈ సమావేశాలకు రావాల్సిన అవసరం లేకుండా ‘వన్స్ ఫర్ ఆల్’ సంతకం పెడుతున్నట్టు 2020లో కేసీఆర్ కేంద్రానికి తేల్చి చెప్పి వచ్చారు. “నాకు మల్లమల్ల డిస్టర్బ్ చేయకురి..ఫార్మ్‌హౌస్‌లో ఉంటా” అని సంతకం పెట్టి కృష్ణా జలాలపై ఏపీకి శాశ్వతంగా 66 శాతం హక్కు ఇచ్చిండు..’ అని ముఖ్యమంత్రి చెప్పారు.

**మా వాదనలతో ఏపీ ఉక్కిరిబిక్కిరి**

‘ఏ రాష్ట్రంలో పరీవాహక ప్రాంతం ఎంత దామాషాలో ఉంటే అంత వాటాను ఆ రాష్ట్రానికి ఇవ్వాలనే అంతర్జాతీయ సూత్రాల ప్రకారం తెలంగాణకు 71 శాతం, ఏపీకి 29 శాతం కృష్ణా జలాలు కేటాయించాలని, ఆ లెక్కన మాకు 555 టీఎంసీలు వస్తాయని మేము వచ్చాక ట్రిబ్యునల్ ఎదుట తొలి వాదనగా వినిపించాం. అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ ఈ వాదన, కృష్ణా జలాలను పెన్నా బేసిన్‌కు తరలించకుండా ఏపీని అడ్డుకోవాలని మరో వాదన చేసి ఉంటే రాష్ట్రానికి అన్యాయం జరిగి ఉండేది కాదు. 201423 మధ్య కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో కృష్ణా జలాలపై ఏపీ పూర్తి ఆధిపత్యం సాధించింది.
65 శాతం లభ్యతతో ఉమ్మడి ఏపీకి ట్రిబ్యునల్ కేటాయించిన 1,005 టీఎంసీల్లో తెలంగాణకు 763 టీఎంసీలు ఇవ్వాలని మేము ట్రిబ్యునల్ ఎదుట రెండోసారి వాదన వినిపించడంతో ఏపీ ఉక్కిరిబిక్కిరి అయింది. తెలంగాణ సమర్థవంతంగా వాదనలు వినిపిస్తోంటే ఏపీ ప్రభుత్వం ఎక్కడా నిలువరించలేకపోతోంది. కానీ జూబ్లీహిల్స్, సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి తప్పకపోవడంతో బీఆర్ఎస్ మనుగడే ప్రమాదంలో పడిందని బయటకు వచ్చిన కేసీఆర్ ..ఏపీకి సీఎం రేవంత్ సహకరిస్తున్నాడనే ఒక అపోహను కలిగించి మళ్లీ జల వివాదాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. కేసీఆర్, హరీశ్‌రావు ఏం చెప్పినా తూకం వేస్తే 24 క్యారెట్లు అబద్ధంగా తేలుతుంది..’ అని ఎద్దేవా చేశారు.

**మేడిగడ్డ, పాలమూరు ..ఫార్ములా సేమ్**

‘రీడిజైనింగ్ పేరుతో తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు తరలించి ప్రాణహితచేవెళ్ల అంచనాలను రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.5 లక్షల కోట్లకు పెంచడంలో వాడిన ఫార్ములానే పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు సోర్సును జూరాల నుంచి శ్రీశైలంకు తరలించడానికి వాడారు. ఇలా పంపులు, లిఫ్టులు పెంచితే కనకవర్షం కురుస్తుందనేది తప్ప కేసీఆర్ మరే ఫార్ములా కనిపెట్టలేదు. జూరాల నుంచి నీళ్లను తీసుకునేలా ‘పాలమూరు’ను చేపడితే అంతర్రాష్ట్ర వివాదాలు ఉండేవి కావు. పంపులు, లిఫ్టులకు బిల్లులు ఇవ్వడానికి కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లి ‘పాలమూరు’ సాగునీటి ప్రాజెక్టు కాదని, 7.15 టీఎంసీలతో తాగునీటి ప్రాజెక్టుగా కట్టుకుంటామంటూ అఫిడవిట్ వేసి ఆ మేరకు పనులకే 2023లో అనుమతి పొందారు. కేసీఆర్, హరీశ్‌రావు కారణంగా రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ప్రాజెక్టు పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీకి రూ.27 వేల కోట్ల చెల్లింపులు చేశారు..’ అని సీఎం ఆరోపించారు.

**అన్నీ బయటపెడతాననే సభకు రావడం లేదు..**

‘మైనర్ ఇరిగేషన్‌లో పొదుపు చేసిన 45 టీఎంసీలు, గోదావరి జలాల మళ్లింపుతో లభ్యతలోకి వచ్చిన 45టీఎంసీలు కలిపి మొత్తం 90 టీఎంసీలతో ‘పాలమూరు’ ప్రాజెక్టుకి అనుమతి ఇవ్వాలని ఈ ప్రబుద్ధుడే (కేసీఆర్) పిటిషన్ వేస్తే, గోదావరి జలాల మళ్లింపుతో లభ్యతలోకి వచ్చిన 45 టీఎంసీలపై నిర్ణయాధికారం సీడబ్ల్యూసీకి లేదని, ట్రిబ్యునల్ చేయాల్సి ఉంటుందని ఏపీ అభ్యంతరం తెలిపింది. మైనర్ ఇరిగేషన్‌లో ఆదా చేసిన 45 టీఎంసీలకు సంబంధించి 30 ఏళ్ల డేటా సీడబ్ల్యూసీ కోరితే గత ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. మేము వచ్చాక అధ్యయనం చేయించి వివరాలను సమర్పించడంతో పాటు తొలి దశ కింద ఆ 45 టీఎంసీలు వాడుకోవడానికి అనుమతి కోరుతూ మంత్రి ఉత్తమ్ లేఖ రాశారు. పీఎంకేఎస్‌వై కింద 60 శాతం కేంద్ర నిధులతో పాటు 7.25 శాతం తక్కువ వడ్డీతో రుణాలు లభిస్తాయనే అనుమతులు కోరాం. రూ.84 వేల కోట్ల అంచనాల్లో రూ.50 వేల కోట్లు వచ్చే అవకాశం ఉంటుంది..’ అని రేవంత్ వివరించారు. ‘సమస్యలు పరిష్కారమైతే.. ప్రాజెక్టులు పూర్తైతే కేసీఆర్‌కు శాశ్వతంగా జలసమాధి జరుగుతుందన్న భయంతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించాలని వారు ప్రయత్నిస్తున్నారు. నేను తారీఖులతో సహా ఆయన సంతకం చేసిన ప్రతిలేఖ, చేసుకున్న ఒప్పందాలు, పెంచిన అంచనాలను బయటపెట్టి ప్రశ్నిస్తాననే శాసనసభకు రావడం లేదు..’ అని రేవంత్ విమర్శించారు.

# విద్యార్థులు వారి తల్లిదండ్రులు రోడ్డు నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం పై సంతకాలు తీసుకోవాలి

హైద్రాబాద్

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల రేటు తగ్గించడమే లక్ష్యంగా జనవరి 1 గురువారం నుండి 31 జనవరి వరకు జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 26 వేల రోడ్డు ప్రమాదాలు ,8 వేల మరణాలు సంభవిస్తుండగా ప్రతి రోజు 22 మంది ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా అధికారుల తలకు హెల్మెట్ తొడిగారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు పోస్టర్ ను, వాహనాల స్టికర్ ను , విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన బుక్స్ రిలీజ్ చేశారు. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పై ఆటో లకు పోస్టర్ అతికించారు. విద్యార్థుల తో రోడ్ సేఫ్టీ పై ఫ్లకార్డులు పట్టుకొని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అతి వేగం ,డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ రూట్ లో రావడం , మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రవాణా శాఖ అధికారులు ప్రతి పాఠశాల వెళ్ళి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నుండి ఒక్క ప్రాణాన్ని కాపాడిన జీవితం సార్థకమవుతుందన్నారు. ఈ సంవత్సరం సడక్ – సురక్ష జీవన్ సురక్షా నినాదంతో కార్యక్రమాన్ని 4 ఈ ద్వారా ముందుకు తీసుకుపోతున్నామని వెల్లడించారు. ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్మెంట్, ఎమర్జెన్సీ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బాక్స్ స్పాట్స్ తొలగించి ప్రమాదాలను నివారించాలని అధికారులకు తెలిపారు. ఇది కేవలం రవాణా శాఖ,ఆర్టీసీ మాత్రమే కాకుండా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి,విద్యా శాఖ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని నెల రోజుల కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.రవాణా శాఖ అధికారులు ప్రతి పాఠశాలకు వెళ్ళి విద్యార్థుల తల్లిదండ్రులతో రోడ్డు నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం తీసుకోవాలనీ ఆదేశించారు. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు స్వీయ నిర్వహణ పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వాహనాలపై లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు పై నిర్లక్ష్యాన్ని వీడాలని హెచ్చరించారు.




ఆర్టీసీ కళా భవన్ లో రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమాన్ని ప్రారంభించి గత 30 సంవత్సరాలుగా డ్రైవింగ్ చేస్తున్న ఒక్క ప్రమాదం కూడా జరగని డ్రైవర్లను అభినందించి సత్కరించారు. ఆర్టీసీ లో 20 వేల మంది డ్రైవర్లు ,10 వేల బస్సులు ప్రతి రోజు 60 లక్షల మంది ప్రయాణికులు ,39 లక్షల కిలోమీటర్లు లైఫ్ లైన్ అని కొనియాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ 2026 లో పాత బకాయిలు పోయి మరింత లాభాల్లోకి వచ్చేలా అందరం కృషి చేద్దామని వెల్లడించారు.ఆర్టీసీ ప్రమాదాలను జీరో కి తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కమర్షియల్ వాహనాలను కట్టడి చేయాలని సూచించారు. హెవీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని , వైద్య పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రమాదాలను నివారించడానికి ఒక సంవత్సర కాలంలో 100 బ్లాక్ స్పాట్ గుర్తించి తొలగించారని అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొనాలని సూచించారు..
ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ లో ప్రతి లక్ష కిలోమీటర్లకు 0.07 శాతం ప్రమాదాలు ఉన్నాయని, సంవత్సర కాలంలో 600 ప్రమాదాలు జరిగాయని తెలిపారు.ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి డిపో లో డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం , బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయడం, సిబ్బందికి వైద్య పరీక్షలు , బస్సుల ఫిట్నెస్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు శాశ్వత వికలాంగులు అయిన వారి కుటుంబాలు జీవితాంతం ఇబ్బందులు పడుతున్నాయన్నారు.ఆర్టీసీ ప్రతి సంవత్సరం 80 కోట్లు ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుందనీ వెల్లడించారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్ , శివలింగయ్య, డీటీసీ లు , స్టేట్ ఆర్టీఏ మెంబర్ నవీన్ ,జిల్లా ఆర్టీఏ సురేష్ లాల్ పాల్గొన్నారు

## జనవరిలోనూ గజగజే

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర, తూర్పు జిల్లాల్లోని కొన్నిచోట్ల ఒకట్రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదు కావొచ్చని చెబుతున్నారు. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 30.8 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 11.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదైంది. రాష్ట్రానికి తూర్పు, ఈశాన్య దిశల నుంచి తక్కువ ఎత్తులో బలంగా గాలులు వీస్తున్నాయి. దీంతో రానున్న నాలుగు రోజులు చలి తీవ్రత కూడా పెరుతుందని అధికారులు చెబుతున్నారు.



## నదీ జలాలపై సీఎంకు అవగాహన లేదు

హైదరాబాద్

నదీ జలాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏమాత్రం అవగాహన లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. భాక్రానంగల్ ప్రాజెక్ట్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉందన్న విషయం కూడా తెలియని ముఖ్యమంత్రి.. నదీజలాలపై అసెంబ్లీలో మాట్లాడడానికి సిద్ధమవడం విడ్డూరమేనని అన్నారు. తెలంగాణభవన్‌లో గురువారం భారాస రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. భారాస నాయకులనుద్దేశించి.. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. “మేము ఆయన దగ్గర ఏం నేర్చుకోవాలి? చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా? మేడిగడ్డ ఎలా పేల్చారో చెబుతారా? సుంకిశాలను ఎలా కూల్చారో వివరిస్తారా? వట్టెం పంప్ హౌస్‌ను ఎలా ముంచారో చూపిస్తారా? కృష్ణా నదిలో తెలంగాణకు ఉన్న హక్కులను కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో వివరిస్తారా? గత రెండేళ్లలో ఈ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా సాగునీరు అందించిందా? ఒక్క చెరువునైనా బాగు చేసిందా” అని ప్రశ్నించారు.

**అసెంబ్లీలో పీపీటీ అవకాశం ఇవ్వాల్సిందే**

“2016 మార్చి 31న కేసీఆర్ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చినప్పుడు.. ఇదే కాంగ్రెస్ పార్టీ దాన్ని బాయ్‌కాట్ చేసి.. ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని విమర్శించింది. అప్పుడు తప్పు అన్న కాంగ్రెస్ పార్టీకి.. ఈరోజు అదే పద్ధతి సరైనదిగా ఎలా మారింది? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వమైతే.. పీపీటీ విషయంలో ప్రధాన ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిందే. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాగునీటి రంగంలో వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరంగం కూలి.. 8మంది కార్మికులు మరణించిన ఘటనలో ఇప్పటికీ కొందరి మృతదేహాలను వెలికి తీయలేదు. సుంకిశాల ప్రాజెక్ట్ కూలినా.. సరైన సమాధానం చెప్పలేని దుస్థితి. ఆ ఘటనకు బాధ్యులైన ఇంజినీరింగ్ సంస్థను బ్లాక్‌లిస్ట్ చేయాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ సిఫార్సు చేసినప్పటికీ.. ఆ సంస్థపై చర్యలు తీసుకోలేదు. వట్టెం పంప్ హౌస్ మునిగిపోతుంటే చేతులు కట్టుకున్న ప్రభుత్వం ఇది” అని విమర్శించారు.“ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా భారాసను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదు” అని కేటీఆర్ అన్నారు.

## బీఆర్ఎస్ వల్లే భారీ నష్టం

-మొదటిపేజీ తరువాయి

పెట్టారని ఉత్తమ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలోనే ‘పాలమూరు’ ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని చెప్పడం శుద్ధ అబద్ధమని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రాజెక్టు పూర్తి చేయాలంటే మొత్తం వ్యయం రూ.80 వేల కోట్లు దాటుతుందని చెప్పారు. 2015లో కేవలం రూ.35 వేల కోట్ల అంచనాతో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని, కానీ డీపీఆర్ తయారు చేసే నాటికి దానిని రూ. 55 వేల కోట్లకు పెంచారని వివరించారు. అది కూడా కాలువల నిర్మాణం, భూ సేకరణ అంశం అందులో లేకుండా చేశారని చెప్పారు.

**బీఆర్ఎస్ రూ.27 వేల కోట్లే ఖర్చు చేసింది..**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్టు కోసం చేసిన వ్యయం రూ. 27 వేల కోట్లు మాత్రమేనని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అదే రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో రూ.7 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. 2013లో ప్రతిపాదించినట్టు జూరాల వద్దనే నీటిని తీసుకుని ఉంటే వ్యయం తగ్గేదని అన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: సియం ఎ.రేవంత్ రెడ్డి

హైద్రాబాద్

జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

**సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రూ.కోటి పరిహారంలో రూ.58 లక్షలు ప్రభుత్వమే చెల్లించాలి

హైదరాబాద్

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారంలో గత ఏడాది జూన్ 30న సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు బహిరంగంగా ప్రకటించిన రూ.కోటి పరిహారంలో రూ.42 లక్షలు కంపెనీ చెల్లిస్తుందని, మిగతా రూ.58 లక్షలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందంటూ కంపెనీ హైకోర్టుకు తెలిపింది. ఉద్యోగి పరిహారంతోపాటు ఈఎస్ఐ చట్టం కింద పీఎఫ్, బీమాలతో కలిపి రూ.42 లక్షలు చెల్లించడానికి జులై 1న ఒప్పందం కుదిరిందని పేర్కొంది. ఇప్పటివరకు పలు దఫాలుగా ఒక్కొక్కరికి రూ.5 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు చెల్లించామని, మొత్తం ఈ ఏడాది మార్చిలోగా చెల్లించేందుకు ముందస్తు తేదీలతో చెక్కులు కూడా అందజేశామని వెల్లడించింది. సిగాచీ పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడులో 54 మంది మృతిచెందిన సంఘటనపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, బాధ్యులైనవారిపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైన విషయం విదితమే. ఈ పిటిషన్‌లో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతివాదిగా ఉన్న సిగాచీ కంపెనీ తరపున అధీకృత అధికారి కౌంటరు దాఖలు చేశారు. ఈ కంపెనీకి సంబంధించి పలు పత్రాలు ప్రమాదంలో కాలిపోయాయని, మిగిలిన వాటిని దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్నారని, అందువల్ల కౌంటరులో డాక్యుమెంట్లు సమర్పించలేకపోయామని తెలిపారు. మూడు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ ఫ్యాక్టరీపై ఎలాంటి క్రిమినల్ కేసులూ లేవన్నారు. నిర్వహణలోనూ ఎలాంటి నిర్లక్ష్యం వహించలేదని పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తికాకముందే నేరాన్ని ఆపాదిస్తూ అధికరణ 226 కింద అరెస్ట్, ప్రాసిక్యూషన్, క్రిమినల్ నేరం కింద చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేయరాదన్నారు. అందువల్ల పిటిషన్‌ను జరిమానాతో కొట్టివేయాలని కోరారు.

# కొత్త ఏడాదిలో పొలిటికల్ హీట్

న్యూఢిల్లీ

దేశ రాజకీయాల్లో మరో మహా సంగ్రామానికి తెరలేచింది. 2025లో ఢిల్లీ, బిహార్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన కిక్ నుంచి రాజకీయ పార్టీలు తేరుకోకముందే 2026 రూపంలో మరో సవాల్ ముందుకొచ్చింది. కొత్త సంవత్సరం సాక్షిగా ఐదు రాష్ట్రాల్లో మోగనున్న ఎన్నికల నగారా జాతీయ రాజకీయాల్లో పెను మార్పులకు తెర తీయనుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంటులో కీలకమైన రాజ్యసభ సీట్ల భర్తీ ఈ ఏడాదే జరగనుండటంతో ఢిల్లీ పీఠంపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఎన్నికలు కేవలం అధికార మార్పిడి కోసమే కాదు 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు హెచ్చరికలుగా, సెమీఫైనల్స్‌గా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

**బెంగాల్ రణరంగం: మమత కోటలో కమలం వికసించేనా?**

దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తున్న పోరు పశ్చిమ బెంగాల్‌లోనే జరగనుంది. పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వరుసగా హ్యాట్రిక్ విజయాలతో తిరుగులేని నేతగా ఎదిగిన మమకు ఈసారి సొంతగూటి నుంచే అసమ్మతి సెగలు తగులుతున్నాయి. సందేశ్‌ఖాలీ ఘటనలు, రేషన్, విద్యాశాఖ కుంభకోణాలు తృణమూల్ కాంగ్రెస్ ప్రతిష్టను  మసకబారేలా చేశాయి. అయితే'లక్ష్మీర్ భండార్' వంటి పథకాలతో మహిళా ఓటు బ్యాంకును మమత పదిలపరుచుకున్నారు. గత ఎన్నికల్లో 77 సీట్లతో సత్తా చాటిన బీజేపీ ఈసారి ఎలాగైనా మమతను గద్దె దించి కాషాయ జెండా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతోంది. ముక్కోణపు పోటీలో కాంగ్రెస్‌లెఫ్ట్ కూటమి ఓట్లు చీలితే అది అంతిమంగా ఎవరికి లాభం చేకూరుస్తుందన్నదే ఇక్కడ ఆసక్తికరమైన అంశం.

**ద్రవిడ గడ్డపై 'సినిమా' చూపించేదెవరు?**

తమిళనాట రాజకీయాలు ఎప్పుడూ డీఎంకే, అన్నాడీఎంకే చుట్టూనే తిరిగేవి. కానీ, ఈసారి తమిళగ వెట్రి కజగం(టీవీకే) అధినేత, నటుడు విజయ్ రూపంలో సరికొత్త శక్తి దూసుకొచ్చింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని నమ్ముతుంటే అన్నాడీఎంకే పూర్వ వైభవం కోసం పాకులాడుతోంది. యువతలో పిచ్చ క్రేజ్ ఉన్న విజయ్ ఎవరి ఓట్లకు గండి కొడతారన్నదే అసలు సిసలు ట్విస్ట్. విజయ్ చీల్చే ప్రతి ఓటు అధికార డీఎంకేకు నష్టమా? లేక ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడం వల్ల స్టాలిన్‌కే లాభమా? అన్నది ఆసక్తి రేపుతోంది. అన్నామలై



సారథ్యంలో బీజేపీ తమిళనాట పాగా వేయాలని వ్యూహాలు రచిస్తోంది.

**కేరళలో సంప్రదాయం..**

అస్సాంలో హిందుత్వ అజెండా

సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారే ఆనవాయితీ ఉంది. దాన్ని 2021లో బ్రేక్ చేసిన పినరయి విజయన్ ఈసారి ఆర్థిక సంక్షోభం, సహకార బ్యాంకుల కుంభకోణాల రూపంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ కూటమి (యూడీఎఫ్) అధికారం చేపట్టాలని చూస్తుండగా బీజేపీ క్రైస్తవ వర్గాలను ఆకట్టుకునే పనిలో పడింది. అటు ఈశాన్య రాష్ట్రం అస్సాంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ 'హిందుత్వ' అజెండా, నియోజకవర్గాల పునర్విభజన బీజేపీకి కలిసొచ్చే అంశాలుగా మారే అవకాశాలున్నాయి. ఇక్కడ మతపరమైన ఓట్ల చీలికే గెలుపోటములను శాసించనుంది.

**ఢిల్లీలో పైచేయి కోసం రాజ్యసభ ఫైట్**

కేవలం అసెంబ్లీలే కాదు దేశ చట్టసభల్లో ఎగువ సభ అయిన రాజ్యసభలోనూ ఈ ఏడాది భారీ మార్పులు జరగనున్నాయి. ఏకంగా 73 మంది ఎంపీల పదవీకాలం ముగియనుంది. ఈ సీట్లను దక్కించుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్‌కు అనివార్యంగా మారింది. వక్ఫ్ సవరణ బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి వంటి కీలక బిల్లులు రాజ్యసభలో గట్టెక్కాలంటే బీజేపీకి మెజారిటీ అత్యవసరం. అందుకే, ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజ్యసభ గణితాన్ని, తద్వారా దేశ పరిపాలనా విధానాన్ని ప్రభావితం చేయనున్నాయి.

**ఫలితాలను తారుమారు చేసే పంచ సూత్రాలు**

ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఐదు అంశాలు గెలుపోటములను ప్రభావితం చేయనున్నాయి.

మొదటిది మహిళా ఓటర్లు; బెంగాల్, తమిళనాడులో మహిళలే నిర్ణయాత్మక శక్తి.

రెండోది యువత; ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆగ్రహం ప్రభుత్వాలను మార్చే శక్తి కలిగి ఉంది.

**మూడోది కుల, మత సమీకరణాలు; ముఖ్యంగా అస్సాం, బెంగాల్‌లో ఇది కీలకం.**

నాలుగోది అధికార వ్యతిరేకత; ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న పార్టీలపై ప్రజల్లో ఉండే అసహనం.

ఐదోది పొత్తులు; విపక్షాల అనైక్యత అధికార పార్టీలకు వరంగా మారుతోంది. మొత్తానికి 2026 ఎన్నికలు 2029 సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా నిలువనున్నాయనడంలో సందేహం లేదు. మరి ఓటరు ప్రాంతీయ అస్తిత్వానికి పట్టం కడతారా? జాతీయ భావజాలానికి జై కొడతారా? అనేది కాలమే నిర్ణయించాలి.

# ఈ ఏడాది 12 వందేభారత్ స్లీపర్ రైళ్లు

ఢిల్లీ

సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు వందేభారత్ స్లీపర్ రైళ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. దీనిపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటన చేశారు. తొలి రైలు కోల్‌కతా–గువాహటిల మధ్య అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ రైలు ఈ నెల 18 లేదా 19న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమవుతుందన్నారు. పశ్చిమబెంగాల్–అస్సాం మధ్య నడిచే ఈ రైల్లోని టికెట్ ధరలు.. విమాన టికెట్ల కంటే తక్కువే ఉంటాయన్నారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి రూ.8 వేలు ఖర్చవుతోందని వైష్ణవ్ తెలిపారు. వందేభారత్ స్లీపర్‌లో థర్డ్ ఏసీలో టికెట్ ధర (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, సెకెండ్ ఏసీలో సుమారు రూ.3 వేలు, ఏసీ ప్రథమ శ్రేణిలో సుమారు రూ.3,600 ఉంటుందన్నారు. మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకొని టికెట్ ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. ఆరు నెలల్లో మరో ఎనిమిది రైళ్లు సిద్ధమవుతాయని, ఈ ఏడాదిలో మొత్తం 12 రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 11 థర్డ్ ఏసీ, నాలుగు సెకెండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ పెట్టెలుండే ఈ



రైల్లో 823 మంది ప్రయాణించవచ్చు. గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగంతో వెళ్లేందుకు వీలుగా రైలును తయారుచేసినా ప్రస్తుతానికి దీనిని 120–130 కి.మీ. వేగంతో నడిపిస్తారు.

## విమానం ఎక్కుతుండగా మద్యం వాసన..

# అదుపులోకి ఎయిరిండియా పైలట్

విమానం ఎక్కుతుండగా మద్యం వాసన రావడంతో ఎయిరిండియా పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. కెనడాలోని వాంకోవర్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది  పైలట్ నుంచి మద్యం వాసన వస్తోందని గమనించిన విమానాశ్రయ సిబ్బంది ఒకరు కెనడా  అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే అతడికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా.. అందులో విఫలమయ్యాడు. దాంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ పైలట్ వాంకోవర్ నుంచి ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాన్ని నడపాల్సి ఉంది. ఈ ఘటనతో అదికాస్తా ఆలస్యమైంది. డిసెంబర్ 23న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. దీనిపై దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా స్పందించింది. భద్రతా ప్రొటోకాల్స్‌ను పరిగణనలోకి తీసుకొని వేరే పైలట్‌కు బాధ్యతలు అప్పగించామని తెలిపింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని పేర్కొంది. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని స్పష్టం చేసింది.




## ఒక్క రోజులో జస్ట్ లక్ష కోట్లు!




స్కానర్ ఉందా? క్యాబ్, దుకాణం, తోపుడు బండి.. ఎవరికి డబ్బులు చెల్లించాలన్నా చాలావరకు కస్టమర్లు అడిగే ప్రశ్న ఇది. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగ విస్తృతి చూస్తుంటే భవిష్యత్తులో నగదు చెల్లింపులు అసలే ఉండవా అని అనిపిస్తుంది. దేశవ్యాప్తంగా యూపీఐ ఆధారిత పేమెంట్స్ ఒక్కరోజులో రూ.1 లక్ష కోట్లకు పైగానే జరుగుతున్నాయంటే పరిస్థితి అర్థమవుతోంది. దేశంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం అధికం అవుతోంది. జనం డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడ్డారు. వ్యక్తుల నుంచి వ్యక్తులకు, వ్యక్తుల నుంచి వర్తకులకు క్యూఆర్ కోడ్, మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతాకు క్షణాల్లో డబ్బులు పంపగలిగే అవకాశం ఉండడంతో యూపీఐ మన దేశంలో దూసుకుపోతోంది. సరుకుల కొనుగోళ్లకు ఈ తరహా చెల్లింపులు ఎక్కువగా ఉంటుండగా, సూపర్ మార్కెట్లు అత్యధిక లావాదేవీలకు వేదిక అవుతున్నాయి. లావాదేవీలు, విలువలో 'ఫోన్‌పే'తన హవా కొనసాగిస్తూనే ఉంది. రాష్ట్రాల వారీగా చూస్తే యూపీఐ వినియోగంలో మహారాష్ట్ర ముందుంది. టాప్6 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉండటం గమనార్హం.

**ఈ ఏడాది మార్చిలో తొలిసారిగా..**

యూపీఐ ప్లాట్‌ఫామ్‌పై రోజువారీ చెల్లింపులు 2025 మార్చి 1న తొలిసారిగా రూ.1 లక్ష కోట్ల మార్కు దాటింది. ఆ రోజు రూ.1,01,628 కోట్ల పేమెంట్స్ జరిగాయి. ఇక డిసెంబర్ 1న ఏకంగా రూ.1,15,450 కోట్లు నమోదు చేసి సరికొత్త గరిష్టాలను తాకింది. 2024 డిసెంబర్‌లో సగటున రోజుకు రూ.75,800 కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయి. కాగా 2025 డిసెంబర్‌లో (130 మధ్య) ఇది రూ.89,481 కోట్లకు చేరింది. డిసెంబర్‌లో మొత్తం రూ.26,84,446 కోట్ల విలువైన 2,086 కోట్ల లావాదేవీలు జరిగాయి. యూపీఐ ప్లాట్‌ఫామ్‌పై 2025 డిసెంబర్‌లో 8 రోజులు రూ.1 లక్ష కోట్లకు పైగా చెల్లింపులు జరగడం విశేషం.

## ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర

దిల్లీ

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తయారుచేసిన ఆయుధ వ్యవస్థలు ఆపరేషన్ సిందూర్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించాయని.. దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. రానున్న దశాబ్దంలో కీలక సంస్థలకు సుదర్శన చక్ర పేరిట గగనతల రక్షణ ఛత్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుడు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రకటించారు. సుదర్శన చక్ర సృష్టిలో డీఆర్‌డీవో కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు. డీఆర్‌డీవో 68వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఆయన దిల్లీలో సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. డీఆర్‌డీవో మన సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తూ స్వదేశీ రక్షణ పాటవాన్ని ఇనుమడింపజేస్తోందని కొనియాడారు. ప్రైవేటు రంగ పరిశ్రమలు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలతో కలసి డీఆర్‌డీవో పకడ్బందీ స్వదేశీ రక్షణోత్పత్తి వ్యవస్థను నిర్మించిందని వివరించారు. డీప్ టెక్, మలితరం సాంకేతికతలలో దూసుకుపోవడానికి సమాయత్తమైందని తెలిపారు.

**రూ.1.82 లక్షల కోట్ల మూలధన కాంట్రాక్టులపై రక్షణ శాఖ సంతకాలు**

సాయుధ బలగాల ఆధునికీకరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో ఇప్పటివరకూ రక్షణ మంత్రిత్వ శాఖ రూ.1.82 లక్షల కోట్ల విలువైన మూలధన కాంట్రాక్టులపై సంతకాలు చేసిందని కేంద్ర ప్రభుత్వం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 2025 జనవరి నుంచి డిసెంబరు చివరి వరకూ రూ.3.84 లక్షల కోట్ల విలువైన క్యాపిటల్ అక్విజిషన్ ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపిందని కూడా పేర్కొంది. రక్షణ రంగంలో దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సాయుధ దళాల పోరాట సన్నద్ధతను హెచ్చించేందుకు ఇవి దోహదపతాయని వివరించింది.

## ఫాస్టాగ్ యూజర్లకు భారీ ఊరట




ఢిల్లీ

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ వినియోగదారులకు ఊరట కల్పిస్తూ.. ఇకపై కార్లు, జీప్‌లు, వ్యాన్‌లకు కొత్తగా జారీ చేసే ఫాస్టాగ్‌లకు నో యువర్ వెహికల్ ప్రక్రియ అవసరం లేదని తెలిపింది. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ కేవైవీ ప్రక్రియ కారణంగా ఫాస్టాగ్ యాక్టివేషన్‌లో ఆలస్యం జరుగుతోందని ఎన్‌హెచ్‌ఏ గుర్తించింది. అందుకే ఈ నిబంధనను తొలగించింది. ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదని స్పష్టంచేసింది.

**ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే కేవైవీ**

ఫాస్టాగ్‌ను సరిగా అతికించకపోవడం, తప్పుగా జారీ కావడం లేదా దుర్వినియోగం జరిగే సందర్భాల్లో మాత్రమే కేవైవీ తప్పనిసరి అవుతుంది. సాధారణ వినియోగదారులకు ఇకపై ఈ ప్రక్రియ అవసరం ఉండదు.

**బ్యాంకుల బాధ్యత**

ఫాస్టాగ్ ఇష్యూ చేసే సమయంలోనే బ్యాంకులు వాహన్ డేటాబేస్ ద్వారా వాహన వివరాలను వెరిఫై చేసి యాక్టివేట్ చేస్తాయి. వాహన్ డేటాబేస్‌లో వివరాలు లభించని సందర్భాల్లో ఆర్‌సీ ఆధారంగా వెరిఫికేషన్ చేయాలి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఇదే విధానం వర్తిస్తుంది. ఇప్పటి వరకు కేవైవీ ప్రక్రియలో వాహనదారులు వాహనం ముందు, సైడ్ వ్యూ ఫొటోలు, ఆర్‌సీ, విండ్‌షీల్డ్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సి ఉండేది. ఇప్పుడు ఆ ఇబ్బంది తొలగనుంది. ఫాస్టాగ్ యాక్టివేషన్ మరింత వేగంగా, సులభంగా జరుగుతుంది. ఈ నిర్ణయం ద్వారా ఫాస్టాగ్ వ్యవస్థను పౌరులకు అనుకూలంగా, పారదర్శకంగా, సాంకేతిక ఆధారితంగా మార్చడమే ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యం. వినియోగదారులపై భారం తగ్గి, ఫిర్యాదులు కూడా తగ్గుతాయని సంస్థ ఆశిస్తోంది.

## బిజినెస్

# వొడా-ఐడియాకు భారీ ఊరట

### పెరుగనున్న సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ధరలు..

### ఫిబ్రవరి 1 నుంచి అమలు



**న్యూఢిల్లీ:** సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు) నియమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదనపు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.

### కొత్త ఏడాది బిగ్ షాక్..

### భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర



కొత్త ఏడాది తొలిరోజే వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు బిగ్ షాక్ ఇచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై మరో భారం మోపాయి. దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరను భారీగా పెంచాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరపై రూ.111 బాదాయి. ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై, హైదరాబాద్ సహా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో కొత్త ధరలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.1691.50కు పెరిగింది. కోల్‌కతాలో రూ.1,795, ముంబైలో రూ.1,642.50, చెన్నైలో రూ.1,849.50కి పెరిగింది. అయితే, కాస్త ఊరటనిచ్చే విషయం ఏంటంటే.. గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. గత కొన్ని రోజులుగా వీటి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులపై మరింత భారం పడనుంది.

**న్యూఢిల్లీ :** పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి ఉనికి కోసం పోరాడుతున్న దేశీయ టెలికాం సంస్థ వొడాఫోన్-ఐడియాకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరిలూదింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇక్కడ సమావేశమైన కేంద్ర క్యాబినెట్ భారీ రిలీఫ్ ప్యాకేజీని ప్రకటించింది మరి. సదరు కంపెనీకి గొప్ప ఊరటనిస్తూ సర్దుబాటు స్థూల ఆదాయ (ఏజీఆర్) బకాయిలను రూ.87,695 కోట్లకు ఫ్రీజ్ చేయాలని నిర్ణయించింది. అంతేగాక చెల్లింపులపై ఐదేండ్ల మారటోరియంను కూడా ఇచ్చింది. మారటోరియంపైనా అదనపు చెల్లింపులేవీ ఉండబోవని తెలుస్తున్నది. దీంతో పునఃమదింపునకు మార్గం సుగమమైనెట్టైంది. అలాగే ఈ బాకీల చెల్లింపులను వొడా-ఐడియా 2031-32 నుంచి మొదలు పెట్టడానికి వెసులుబాటు లభించింది. అయితే 2040-41 నాటికి అన్నింటినీ చెల్లించాల్సి ఉంటుందని కంపెనీకి కేంద్రం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్టు సమాచారం. కాగా, వొడాఫోన్-ఐడియాలో కేంద్రానికి 48.9 శాతం వాటా ఉన్నది. ఈ సంస్థకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 కోట్ల కస్టమర్లున్నారు.

**11% నష్టాల్లో కంపెనీ షేర్లు**

వొడాఫోన్-ఐడియా షేర్లు బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీగా నష్టపోయాయి. అయితే కంపెనీకి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చినా.. మదుపరులు ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఇందుకు కారణమని విశ్లేషిస్తున్నారు. బీఎస్ఈలో షేర్ విలువ 10.85 శాతం, ఎన్ఎస్ఈలో 10.77 శాతం పతనమై రూ.10.76వద్ద ముగిసింది.



### ఒక్క యాప్: రైల్లో పోయిన ఐప్యాడ్ దొరికిందిలా..



రైల్లో ప్రయాణించేటప్పుడు.. కొన్ని సందర్భాల్లో విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్స్ ఇతరత్రా మరిచిపోయే అవకాశం ఉంది. వాటిని తిరిగి పొందటం ఒకప్పుడు కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడున్న టెక్నాలజీకి అదేం పెద్ద కష్టమేమీ కాదు. ఇలాంటి సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 27న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్‌కు వెళుతున్నప్పుడు తన ఐప్యాడ్‌ను మర్చిపోయానని ఎక్స్ యూజర్ 'దియా' వెల్లడించారు. ట్రైన్ దిగిన ఒక గంట తరువాత మరిచిపోయిన విషయం గ్రహించి, చాలా బాధపడినట్లు ఆమె వెల్లడించారు. రైల్లో మరిచిపోయిన తన ఐప్యాడ్ తిరిగిపొండటానికి.. రైల్వే హెల్ప్‌లైన్ (ఛ139)కు కాల్ చేసి, యాప్ ద్వారా ఫిర్యాదు చేసింది. దీనికి స్పందించిన సిబ్బంది.. ట్రైన్ వివరాలు, కోచ్ నెంబర్ ఆధారంగా ఆమె ఐప్యాడ్ గుర్తించారు. ఆ తరువాత ఆమెకు కాల్ చేసి దానిని అప్పగించారు. ఈ విషయాన్ని దియా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఐప్యాడ్ తిరిగి పొండటంతో దియా చాలా సంతోషించింది. సిబ్బందికి కృతజ్ఞత చెబుతూ.. మరో ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. తమకు ఎదురైన సంఘటనల గురించి కూడా వెల్లడించారు.

### 6 నెలల్లో రూ. 660 కోట్లు కాపాడింది..



ఆన్‌లైన్ ఆర్థిక మోసాలను అరికట్టేందుకు ఉద్దేశించిన డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంలో 1,000కి పైగా బ్యాంకులు, థర్డ్ పార్టీ యాప్‌లు, పేమెంట్ టెక్నాలజీ సంస్థలు చేరినట్లు టెలికం శాఖ (డాట్) వెల్లడించింది. అవి అమలు చేస్తున్న ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్లతో (ఎఫ్ఆర్ఐ) బ్యాంకింగ్ వ్యవస్థలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఏకంగా రూ. 660 కోట్ల ఆర్థిక నష్టాలను నివారించడం సాధ్యపడిందని పేర్కొంది. ఎఫ్ఆర్ఐ అమలుపై అవగాహన పెంచేందుకు సంబంధిత వర్గాల కోసం ప్రత్యేక సెషన్లను నిర్వహిస్తున్నట్లు వివరించింది. ఇప్పటివరకు 16 సెషన్లను నిర్వహించినట్లు డాట్ తెలిపింది. దేశీయంగా సైబర్‌నేరాల తీరుతెన్నులు నాటకీయంగా మారిపోయాయని పేర్కొంది. మోసగాళ్లు చట్టబద్ధమైన టెలికం మార్గాల కళ్లు గప్పి, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల్లాంటి అధునాతన నేరాలకు పాల్పడుతున్నారని వివరించింది. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సంచార్ సాథీ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజల భాగస్వామ్యం కూడా పెరగడం తోడ్పడుతోందని డాట్ తెలిపింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

## స్పోర్ట్స్

# వన్డే జట్టు 2025 కెప్టెన్‌గా రోహిత్..

# టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్!



వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ 'ఈఎస్‌పీఎన్ వన్డే జట్టు 20252కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా.. దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్‌పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రో-కోకు మాత్రమే చోటు దక్కింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా చెలరేగిపోతున్న భారత సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఈఎస్‌పీఎయన్ జట్టులో చోటు సంపాదించారు. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా.. అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ(న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు.

**వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025**

రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్.

మహిళల వన్డే జట్టు 2025లో ఏకంగా నలుగురు భారత క్రికెటర్లు ఉన్నారు. వన్డే వరల్డ్‌కప్‌లో చెలరేగి ఆడిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు తుది జట్టులో నిలిచారు. సంచలన ఇన్నింగ్స్‌లతో దక్షిణాఫ్రికాను ఫైనల్ చేర్చిన లారా వొల్వార్ట్ ఈ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

**మహిళల వన్డే జట్టు2025**

స్మృతి మంధాన, లారా వొల్వార్ట్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, మరినే కాప్, అష్ గార్డ్‌నర్, దీప్తి శర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), నడినే డీక్లెర్క్, ఫాతిమా సనా, అలనా కింగ్, సోఫీ ఎకిల్‌స్టోన్.

### మళ్లీ రషీద్‌కే పగ్గాలు..

### అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట..!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు.

ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

### సిడ్నీ టెస్టులో ఖవాజా..


### ఆస్ట్రేలియా స్క్వాడ్ ఇదే!



యాషెస్ సిరీస్‌ను గెలుపొందిన ఆస్ట్రేలియా నామమాత్రమైన ఐదో మ్యాచ్‌లో విజయంపై కన్నేసింది. మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ షాకివ్వడంతో క్లీన్‌స్వీప్ అవకాశాన్ని చేజార్చుకున్న ఆతిథ్య జట్టు 4-1తో సిరీస్‌ను ముగించాలనుకుంటోంది. సిడ్నీ టెస్టు (రాఎంఅవఎ ఎవర్)లో ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాలనే ఉద్దేశంతో కొత్త ఏడాది మొదటి రోజే కంగారూ ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ఆనవాయితీకి విరుద్ధంగా ఈసారి మ్యాచ్‌కు మూడు రోజుల ముందే క్రికెట్ ఆస్ట్రేలియా తమ స్క్వాడ్‌ను ప్రకటించింది. అయితే.. స్టీవ్ స్మిత్ సారథిగా 15 మందితో కూడిన బృందంలో ఏ మార్పులు చేయలేదని ఆ దేశ బోర్డు వెల్లడించింది. స్వదేశంలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాల తర్వాత తొలి ఓటమి ఎదురైంది ఆస్ట్రేలియాకు. పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన ఆసీస్.. మెల్‌బోర్న్‌లో మాత్రం తడబడింది. క్రిస్మస్ తెల్లారి జరిగిన బాక్సింగ్ డే టెస్టులో జోష్ టంగ్ విజృంభణతో కంగారూ బ్యాటర్లు తోకముడించారు. దాంతోఁ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైన స్టీవ్ స్మిత్ బృందం సిడ్నీలో పంజా విసరాలనుకుంటోంది. సిరీస్‌లో ఆఖరిదైన ఈ టెస్టులో చెలరేగి 4-1తో ట్రోఫీ అందుకోవాలని ఆతిథ్య జట్టు భావిస్తోంది. ఓపెనర్ నుంచి మిడిలార్డర్‌కు పడిపోయిన ఉస్మాన్ ఖవాజా సిడ్నీ టెస్టు తర్వాత వీడ్కోలు పలుకుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్ విషయానికొస్తే.. .. 14 ఏళ్ల తర్వాత మెల్‌బోర్న్‌లో విజయంతో సిరీస్‌లో బోణీ చేసింది. కుర్రాళ్లు జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్ రాణించడంతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టిన ఇంగ్లండ్ .. సిడ్నీలోనూ గెలుపుపై ధీమాగా ఉంది. జనవరి 4న సిడ్నీ మైదానంలో ఇరుజట్ల మధ్య చివరి టెస్టు జరుగనుంది.

**ఆస్ట్రేలియా స్క్వాడ్**

స్టీవ్ స్మిత్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, మార్నస్ లబూషేన్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), బ్రెండన్ డగెట్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసెర్, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్, స్కాట్ బొలాండ్.



## నిర్మాతగా జనసేన కార్యదర్శి.. డిజాస్టర్ దర్శకుడితో పవన్ సినిమా

పవన్ కళ్యాణ్ హీరోగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కొత్త సినిమాను ప్రకటించారు. జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీలో పవన్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలారోజుల క్రితమే ప్రకటించారు. దర్శకుడు సురేంద్ర రెడ్డి 2023లో తెరకెక్కించిన ఏజెంట్ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత ఆయన మరో సినిమా ప్రకటించలేదు. అయితే, తాజాగా పవన్ కల్యాణ్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వక్కంతం వంశీ ఈ ప్రాజెక్ట్‌కు కథ అందిస్తున్నాడు. అయితే, డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఇప్పటికే రవితేజకు ఈ కథను వినిపించారని సమాచారం. పలు కారణాల వల్ల షూటింగ్ వరకు చేరలేదని టాక్ వుంది. గతంలో ఆయన తెరకెక్కించిన సైరా నరసింహారెడ్డి, ఏజెంట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సరైన కథ కోసం సురేంద్ర రెడ్డి ప్లాన్ చేస్తుండగా వక్కంతం వంశీ చెప్పిన కథతో పవన్ వద్దకు వెళ్లడంతో ఆయన ఓకే చేసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో గన్ కల్చర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది. అయితే, ఇదే స్టోరీని రవితేజకు చెబితే నో అన్నారని టాక్ ఉంది. నిర్మాత రామ్ తాళ్లూరి గతంలో రవితేజతో నేల టికెట్టు, డిస్కో రాజా చిత్రాలను నిర్మించారు.

## ఓటీటీలో 'రాజ్ తరుణ్' సినిమా.. ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే



రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్‌మినార్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, తాజాగా మరో ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసింది. రామ్ కడుముల దర్శకత్వం వహించిన ఈ మూవీలో రాశీ సింగ్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 1 నుంచి ఆహా తెలుగు ఓటీటీలో పాంచ్ మినార్ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్‌లో పెద్దగా ప్రేక్షకులను ఈ మూవీ మెప్పించలేకపోయింది. దీంతో కేవలం వారానికే అమెజాన్ ప్రైమ్‌లో మొదటగా స్ట్రీమింగ్‌కు వచ్చేసిన విషయం తెలిసిందే.. గోవిందరాజు సమర్పణలో మాధవి, ఎంఎస్ఎం రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఆహాలో ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే కావడం విశేషం.

**కథేంటి..?**

కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకుంటాడు. బిట్‌కాయిన్ స్కామ్ ఐదు లక్షలు పోగొట్టుకుంటాడు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. ఒకసారి ఇద్దరు హంతకులు కిట్టు క్యాబ్ బుక్ చేసుకుని అతడి ముందే ఓ హత్య చేస్తారు. వాళ్ల ముందు చెవిటివాడిగా నటించి తప్పుకున్న కిట్టు తర్వాత ఏం చేశాడు? అదేరోజు కిట్టుకు కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చింది? దాంతో ఏం చేశాడు? అన్నది ఓటీటీలో చూడాల్సిందే!

## అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ .. 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్



'ధురంధర్'ఉ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బ్రహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది.సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు.. అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు. ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

అఫ్గనిస్థాన్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెదీకుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, మొహమ్మద్ ఇషాక్, షహీదుల్లా కమల్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, దార్విష్ రసూలి. ఇబ్రహీం జర్దానీ.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com